అక్షర దర్బార్

వెల ₹5

www.aksharadarbar.com

voice of the people

బుధవారం 20, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :244 | పేజీలు :05

అభివృద్ధి నిరోధకులను
తరిమికొట్టండి

- వరంగల్ జిల్లా కొత్త రూపం దాల్చబోతోంది
- కళ్లున్న కబోదులు, చెవులున్న చవటలు బీఆర్ఎస్ నాయకులు
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

02

రేవంత్ ఛీటర్..

- కేటీఆర్, హరీశ్‌రావును విమర్శించే హక్కు నీకు లేదు
- కోచ్ ఫ్యాక్టరీ, కాళోజీ భవన్‌కు స్థలం ఇచ్చింది బీఆర్ఎస్ కాదా..?
- తెలంగాణను సాధించి.. అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

02

దర్యాప్తు వేగవంతం

- రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంక్‌ను పరిశీలించిన సీపీ అంబర్ కిషోర్ ఝా
- అధికారులతో మాట్లాడి వివరాల సేకరణ
- బ్యాంక్ పరిసరాలు, లాకర్ల పరిశీలన

05

మహాధర్నాకు తరలిరావాలి

ఏర్పాట్లు పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

02

రేపు మానుకోటకు
కేటీఆర్..

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా
- గిరిజనుల సమస్యలపైనే పోరాటం
- ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

02

ఆ రెండింటిపై ఎందుకంత ప్రేమ!

కొందరు రైస్ మిల్లర్ల పట్ల అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

- గత రబీ సీఎంఆర్ డెలివరీ జాబితాలో అగ్రభాగాన ఉన్న మిల్లులకే ప్రాధాన్యం
- ప్రస్తుతం సుమారు 15 వేల టన్నుల ఖరీఫ్ ధాన్యం కొనుగోలు
- ఇందులో శ్రీశైలం మల్లన్న, వీరభద్ర ఇండస్ట్రీస్ కు దాదాపు నలభై శాతం ధాన్యం తరలింపు
- కొన్ని రా రైస్ మిల్లులకు ఇప్పటికీ దక్కని ఖరీఫ్ ధాన్యం
- హనుమకొండలో జిల్లాలో అధికారుల తీరు ఇది
- కలెక్టర్ చొరవ చూపాలని కొందరు మిల్లర్ల వినతి

కొందరు రైస్ మిల్లర్ల పట్ల అధికారులు అనుసరిస్తున్న తీరు హనుమకొండ జిల్లాలో చర్చనీయాంశం అవుతుంది. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సేకరణ, ధాన్యం కేటాయింపులో చోటు చేసుకుంటున్న పరిణామాలు తీవ్ర విమర్శలకు తావిస్తున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపులు రైస్ మిల్లర్లను విస్మయ పరుస్తున్నాయి. గత రబీ సీజన్ కు సంబంధించి డెలివరీ చేయాల్సి ఉన్న సీఎంఆర్ జాబితాలో అగ్రభాగాన ఉన్న రైస్ మిల్లులకే ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపులో పెద్దపీట దక్కుతుండటం ఇపుడు రైస్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది.

05

ఉదాహరణకు శ్రీశైలం మల్లన్న, వీరభద్ర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులకు లభిస్తున్న ప్రాధాన్యం రైస్ ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చకు తెర లేపింది. ప్రస్తుతం ఇప్పటివరకు జిల్లాలో సుమారు 15 వేల టన్నుల ఖరీఫ్ ధాన్యం కొనుగోలు జరిగితే ఇందులో కేవలం ఈ రెండు రైస్ మిల్లులకే దాదాపు నలభై శాతం ధాన్యం చేరినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే జిల్లాలోని రా రైస్ మిల్లుల్లో కొన్నింటికి ఇంకా ఖరీఫ్ ధాన్యం గింజ కూడా దక్కలేదని సమాచారం. దీంతో రా రైస్ మిల్లర్లు ఆవేదన చెందుతున్నట్లు తెలిసింది.

–అక్షర దర్బార్, హనుమకొండ

- చోద్యం చూస్తున్న అధికారులు
- మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద భారీ యంత్రాలతో తవ్వకాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- అక్రమార్కులకు వంతపాడుతున్న యంత్రాంగం

ఇష్టారాజ్యం

ఇసుక రవాణాకు ఇరిగేషన్ భూమి

జిల్లాలో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతున్నది. అధికారుల అండతో వ్యాపారులు చెలరేగిపోతున్నారు. మండలంలోని అంబటిపల్లి గ్రామంలో 2, 3 క్వారీలను అధికారులు యజమానులకు ధారాదత్తం చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. కాంట్రాక్టర్లు ప్రైవేట్ భూములను లీజుకు తీసుకొని తమ వ్యాపారాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ అంబటిపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద ఇరిగేషన్ శాఖ భూమిలో తవ్వకాలు చేపడుతూ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

03

— అక్షరదర్బార్, మహాదేవపూర్

మాట నిలుపుకున్నాం..

- హామీలన్నీ అమలుచేస్తున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..
- వేములవాడలో సీఎం పర్యటన
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ప్రారంభోత్సవాలు

అక్షరదర్బార్, వేములవాడ: గతంలో పీసీసీ చీఫ్‌గా పాదయాత్ర సమయంలో వేములవాడ వచ్చానని, నాడు ఇచ్చిన మాట ప్రకారం ఆలయ అభివృద్ధి పనులు, మిడ్ మానేర్ ముంపు బాధితుల సమస్యలు పరిష్కారం, వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కలిగోట సూరమ్మ ప్రాజెక్టు పెండింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని, సిరిసిల్ల ప్యాకేజీ 9 పనులు జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు. నవంబర్ 30లోపు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు నేతలను అందించింది కరీంనగర్ జిల్లా అని, దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన పీవీ ఈ గడ్డ బిడ్డే అన్నారు. కరీంనగర్ నుంచే అనేక ఉద్యమాలకు పురుడుపోసుకున్నాయని అన్నారు. సిరిసిల్ల, జగిత్యాల రైతాంగం పోరాటాలు మరువలేనివన్నారు. 2004లో సోనియా గాంధీ కరీంనగర్ గడ్డ నుంచే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పొన్నం ప్రభాకర్, జైపాల్ రెడ్డి వంటి ఎంపీలు విరోచితంగా పోరాడితే తెలంగాణ వచ్చిందన్నారు. కరీంనగర్ జిల్లాకు ఎంపీ బండి సంజయ్ ఏం చేశారో ప్రజలు ఆలోచించాలన్నారు. గత ఎమ్మెల్యేను కలవాలంటే ప్రజలు జర్మనీ పోవాల్సి ఉండేదని, నేడు ఎమ్మెల్యే వేములవాడ విధుల్లో దయ్యంలా తిరుగుతున్నాడన్నారు. సిరిసిల్ల ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయకుండా నూలు డిపో, వైద్య కళాశాల ఏర్పాటు చేశామన్నారు. గల్ఫ్ కార్మికుల గురించి స్థానిక నాయకుల ఆలోచన మేరకు బోర్డుతో పాటు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందిస్తున్నామన్నారు. గత సీఎం పడావు పెట్టిన ప్రాజెక్టులను మళ్ళీ ప్రారంభిస్తున్నామని అన్నారు.

మాట్లాడుతున్న వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

అభివృద్ధి నిరోధకులను తరిమికొట్టండి

- వరంగల్ జిల్లా కొత్త రూపం దాల్చబోతోంది
- కళ్లున్న కబోదులు, చెవులున్న చటవలు బీఆర్ఎస్ నాయకులు
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హన్మకొండ: కాంగ్రెస్ ప్రభుత్వంతో ఉమ్మడి వరంగల్ జిల్లా కొత్త రూపం దాల్చబోతోందని, వరంగల్ ప్రజలు తెలంగాణ అభివృద్ధి ద్రోహులను తరిమికొట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ డీసీసీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు, అధికార యంత్రంగానికి, మీడియా మిత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సభ ప్రారంభానికి కొద్ది నిమిషాల కింద కూడా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులు ప్రకటించారన్నారు. ఇప్పటికీ సిగ్గులేకుండా కొన్ని కుక్కలు మీడియా సమావేశం పెట్టి మొరుగుతున్నాయని మండిపడ్డారు. కళ్లున్న కబోదులు, చెవులున్న చటవలు మాట్లాడుతుంటే నవ్వొస్తుందన్నారు. నాడు పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ నిధులు, వరంగల్ నగరానికి అండర్ డ్రైనేజీ కోసం నిధులను కేటాయించారన్నారు. పొద్దున్న లేస్తే భూకాబ్జాలతో నగరాన్ని భ్రష్టు పట్టించిన దొంగలు బీఆర్ఎస్ నాయకులని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి నిరోధకులు, విద్రోహులు ఎవరన్నా ఉన్నారంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు మాత్రమేనని దుయ్యబట్టారు. శవాల మీద రాజకీయాలు చేసి ఇప్పుడు ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

- క్రెడాయి వరంగల్ చాప్టర్

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ మహానగరం అభివృద్ధికి నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి, ఇందుకోసం ప్రత్యేక చొరవ చూపి ఇన్నాళ్లు నగరంలో పెండింగ్ లో ఉన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషిచేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి క్రెడాయి వరంగల్ చాప్టర్ కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ మేరకు క్రెడాయి వరంగల్ చాప్టర్ అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్ అమరేందర్ రెడ్డి, ఎస్ అమర్ లింగేశ్వర్ రావు, ఎం రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జె మనోహర్, సంయుక్త కార్యదర్శులు ఎల్ రజనీకాంత్ రెడ్డి, ఎం రాజ్ కుమార్, జి రాజేందర్ రెడ్డి, కోశాధికారి ఏ వెంకట మల్లారెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓరుగల్లు ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వరంగల్ మాస్టర్ ప్లాన్– 2041కి ఆమోదముద్ర వేయటం, మామునూర్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు అవసరమైన భూసేకరణ కోసం రూ.205 కోట్లు, ట్రైసిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.4170 కోట్లు, వరంగల్ లో ఆర్టీవో ఆఫీస్ జంక్షన్ నుంచి గొర్రెకుంట, ఏనుమాముల మీదుగా 163 జాతీయ రహదారిని కలిపే పైడిపల్లి (ఆరేపల్లి) వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

రేపు మానుకోటకు కేటీఆర్ రాక..

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా
- గిరిజనుల సమస్యలపైనే పోరాటం
- ఎమ్మార్వో సెంటర్ లో స్థలాన్ని పరిశీలించిన నాయకులు
- ధర్నాకు అనుమతించని పోలీసులు
- పర్మిషన్ ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నేతలు

అక్షరదర్బార్, మహబూబాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ రేపు మానుకోటకు రానున్నారు. లగచర్ల ఘటన, గిరిజన రైతుల సమస్యలు, ఎన్నికల హామీలు అమలు చేయాలని ఈనెల 21న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ మహా ధర్నా నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి కేటీఆర్ హాజరుకానున్నారని పార్టీ నేతలు తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో మహాధర్నా కోసం స్థలాన్ని పరిశీలించారు. మానుకోట జిల్లాలో అధిక సంఖ్యలో గిరిజన రైతులున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా నిర్వహిస్తున్నామని స్పష్టంచేశారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో గిరిజన రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాగా, ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, పర్మిషన్ ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.

మహాధర్నాకు తరలిరావాలి

మహాధర్నాను బీఆర్ఎస్ నేతలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ హాజరుకానుండటంతో కార్యక్రమాన్ని విజయవంతంచేసేందుకు జిల్లా నేతలు శ్రమిస్తున్నారు. ఈమేరకు మానుకోటలో ధర్నా ఏర్పాట్లను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల నుండి బీఆర్ఎస్ శ్రేణులు మహాధర్నాకు తరలిరావాని వారు పిలుపునిచ్చారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిమ్మల విజేందర్

అక్షర దర్బార్, రేగొండ: ముదిరాజ్ మహాసభ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన నిమ్మల విజేందర్ నియమితులయ్యారు. భూపాలపల్లి, ములుగు జిల్లా అధ్యక్షులు సుభాష్, వీర్ల వెంకన్న ఆధ్వర్యంలో నిమ్మల విజేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవమయ్యారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు డబ్బేట నరేష్, మల్లెబోయిన సంపత్, గంట గోపాల్, మల్లెబోయిన రాజు, బండి శ్రీను, కొంతం గణపతి, తీగల సారంగం, గంట కిషోర్, కుక్కల విష్ణు, గుండ్ల శంకర్, రావుల రవి, రుద్రబోయిన కుమార్ పాల్గొన్నారు.

రేవంత్ ఛీటర్..

- కేటీఆర్, హరీష్ రావును విమర్శించే హక్కు నీకు లేదు
- కోచ్ ఫ్యాక్టరీ, కాళోజీ భవన్ కు స్థలం ఇచ్చింది బీఆర్ఎస్ కాదా..?
- తెలంగాణను సాధించి.. అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ ది
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్ రావు

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి అసత్యాలు, అబద్దాలు మాట్లాడారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. నువ్వు తెలంగాణ ద్రోహివి.. చీటర్‌వు అని మండిపడ్డారు. హన్మకొండలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎర్రబెల్లి మట్లాడుతూ.. తెలంగాణ కోసం మేమంతా రాజీనామాలు చేస్తే నువ్వు తప్పించుకుని పోయావన్నారు. తాను ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాక్షసుడినేనని, 7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, కేసీఆర్ తర్వాత ఎక్కువ సార్లు గెలిచిన వాడిని తానేనని అన్నారు. కేటీఆర్, హరీష్‌రావులను విమర్శించే హక్కు రేవంత్‌కు లేదని ఫైర్ అయ్యారు. కోచ్ ఫ్యాక్టరీ, కాళోజీ భవన్‌కు స్థలం ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు. ఎమ్మెల్సీ మధుసూదనా చారి మాట్లాడుతూ... మహిళలను సీఎం మోసం చేశాడని, రాష్ట్రానికి వచ్చే ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువగా ఉందని చెప్పారు. తెలంగాణను సాధించి.. అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. మాజీ ఛీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, గండ్ర వెంకట రమణారెడ్డి, నన్నపునేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

- ఇసుక రవాణాకు ఇరిగేషన్ భూమి
- చోద్యం చూస్తున్న అధికారులు
- మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద భారీ యంత్రాలతో తవ్వకాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- అక్రమార్కులకు వంతపాడుతున్న యంత్రాంగం

ఇష్టారాజ్యం..!

అక్షరదర్బార్, మహాదేవపూర్: జిల్లాలో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతున్నది. అధికారుల అండతో వ్యాపారులు చెలరేగిపోతున్నారు. మండలంలోని అంబటిపల్లి గ్రామంలో 2, 3 క్వారీలను అధికారులు యజమానులకు ధారాదత్తం చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. కాంట్రాక్టర్లు ప్రైవేట్ భూములను లీజుకు తీసుకొని తమ వ్యాపారాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ అంబటిపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద ఇరిగేషన్ శాఖ భూమిలో తవ్వకాలు చేపడుతూ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

గోదావరిలో తవ్వకాలు..

మేడిగడ్డ ప్రాజెక్టుకు ఎగువ భాగాన భారీ మెషిన్లతో గోదావరి ఒడ్డున తవ్వకాలు చేస్తూ క్వారీ యజమానులు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరించడం గమనార్హం. మ్యానువల్ పద్ధతిలో ఇసుక డంప్ చేసుకోవడానికి అనుమతులు ఉన్నప్పటికీ క్వారీ యజమానులు భారీ మెషిన్లను గోదావరిలో దింపి గుంతలు తీస్తూ ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు చేపడుతుండటం విమర్శలకు దారి తీస్తుంది. ఇరిగేషన్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల అంబటిపల్లి గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఈఈ తిరుపతిరావును ఫోన్‌లో వివరణ కోరగా లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

హాజరైన ఎమ్మెల్యే, విప్ రామచంద్రనాయక్

అక్షర దర్బార్, నర్సింహుల పేట: మండలంలోని వంతడుపుల ముంగిమడుగు గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు రైతులకు మేలు చేస్తాయని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వినయ్, ఏఈ పాండు, తహసీల్దార్ నాగరాజు, ఐకెపీ సీసీ భీముడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్, వ్యవసాయ సహకార సమితి చైర్మన్ రాము, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నేత చిర్ర సతీష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న, యాకయ్య, మధు లింగన్న ఉపేందర్ రామన్న గౌడ్ నాగేశ్వర్ మహిళా సంఘాల నేతలు శశి రేఖ అలివేల మంగమ్మ, శోభ కొమరమ్మ, ఎండి. మహబూబ్ ఖాన్, గు గులోత్ రవి, కేతయ్య, వెంకన్న ,జయమ్మ పాల్గొన్నారు...

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

చిత్రలేఖనం వ్యాసరచనలో 'బాలాజీ' విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, అక్షర దర్బార్: చిత్రలేఖనం వ్యాసరచన పోటీల్లో రాణిస్తూ బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటు తున్నారని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు బుధవారం బాలాజీ స్కూల్లో జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పిల్లలు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, వాటితోపాటు సృజనాత్మక రంగాలలో తమ తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా నవంబర్ 13న నర్సంపేటలోని సంజీవని ఆశ్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పర్యావరణం పరిరక్షణ' అనే అంశంపై చిత్రలేఖనం, 'బాలల హక్కులు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థిని జె. చరణ్య(9వ తరగతి)చిత్రలేఖనంలో రెండో బహుమతి అందుకోగా, అక్షర హై స్కూల్ కు చెందిన విద్యార్థిని పి. తన్మయ (10వ తరగతి) చిత్రలేఖనంలో తృతీయ బహుమతిని అందుకుంది. వ్యాసరచన పోటీల్లో పి. అక్షయ (10వ తరగతి) రెండవ బహుమతిని సాధించారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎం. డి రియాజుద్దీన్, క్రాంతి కుమార్, భవానిచంద్మరియు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి రూరల్ మండలం గుడాడుపల్లి గ్రామంలో కనుల పండువగా సాగుతున్న శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ నవగ్రహ విగ్రహ యంత్ర ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల అనుగ్రహంతో గుడాడుపల్లి గ్రామ ప్రజలు, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గుడాడుపల్లి గ్రామంలో శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి రూ.48 లక్షలు కేటాయించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న జీఎస్సార్

ఎన్ హెచ్ఆర్‌సీ ఎన్జీఓ తెలంగాణ నార్త్ జోన్ అధ్యక్షుడిగా ప్రశాంత్

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన కొరిపెల్లి ప్రశాంత్ జాతీయ మానవహక్కుల మండలి ఎన్జీఓ తెలంగాణ నార్త్ జోన్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మానవ హక్కుల మండలి ఎన్జీఓ జాతీయ అధ్యక్షుడు అయిలినేని శ్రీనివాస్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు

కాంగ్రెస్ పార్టీవి ప్రజా వంచన దినోత్సవాలు

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : కాంగ్రెస్ పార్టీవి ప్రజా వంచన దినోత్సవాలు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నాడు. బుధవారం పలిమేల మండలంలో పర్యటించిన ఆయన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ప్రవేశపెట్టిన ఆరోగ్యారంటీల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సక్రమంగా ప్రజలకు అందడం లేదని, గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి, వృద్ధాప్య పెన్షన్ల పెంపు ఏది అమలు చేయలేదని ఎన్నికల సమయంలో మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా మంత్రి శ్రీధర్ బాబు వ్యవహరించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్నవి ప్రజా వంచన దినోత్సవాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రశ్నిస్తూనే ఉండాలని ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పలిమెల మహాదేవపూర్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస రావు, జవ్వాజి తిరుపతి, నియోజకవర్గం పార్టీ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు తోపాటు పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

బుధవారం
20.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల..

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ వెంకటేశ్వర గార్డెన్స్ లో వరంగల్ జిల్లా పరకాలకు చెందిన మాజీ ఏ ఏం సి చైర్మన్ బొజ్జం రజిత – రమేష్ ల కనిష్ట పుత్రుడు శ్రీకాంత్– స్పందనల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ, రమేష్ బాబు, రెడ్డి, పరమేశ్వర్, రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, సదానందం, భాస్కర్, రాజన్, రమేష్,లింగమూర్తి పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు

అక్షర దర్బార్, పరకాల : రాష్ట్ర అభివృద్ధి ప్రధాత వరంగల్ కు వరాలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన నడికూడ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువతకు కృతజ్ఞతలు తెలిపుతున్నట్లు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ తెలిపారు. పరకాల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపుమేరకు నడికూడ మండలం నుండి సీఎం రేవంత్ రెడ్డిపై అభిమానంతో సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ కు ఎన్నో వరాలిచ్చి రెండో రాజధానిగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగులకు హెల్త్ కేర్ క్యాంపు..

అక్షర దర్బార్, నర్సంపేట : ఆర్టీసీ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని నర్సంపేట బస్ డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ తెలిపారు. బుధవారం నర్సంపేట డిపో ఉద్యోగుల జీవిత భాగస్వామి లకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ – 2కార్యక్రమం ద్వారా హెల్త్ కేర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ పాల్గొని క్యాంప్ ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ కుటుంబ సభ్యులు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, సూపర్ వైజర్ నారాయణ మరియు ఎంప్లాయి వెల్ఫేర్ బోర్డు మెంబర్లు శశిధర్, సాంబయ్య, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి గారు మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే
- కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

అక్షర దర్బార్, రేగొండ: రైతు సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల్లోని చిన్న కోడేపాక,విజ్జయ్య పల్లె,రాజక్కపల్లె,నిజాం పల్లె,కొత్తపల్లి గోరి,సుల్తాన్ పూర్, వెంకటేశ్వర పల్లె,జగ్గయ్య పేట,రేగొండ,రంగయ్య పల్లె,రేపాక, రేపాక పల్లె గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అనంతరం ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని రైతులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ కు రూ.2320 లు ,సాధారణ రకానికి రూ.2300 లు ఇస్తున్నట్లు తెలిపారు.సన్నాలు కు రూ.500 లు బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు.

చెక్కుల పంపిణీ.

కొత్తపల్లి గోరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 18 మంది లబ్ధిదారులకు సుమారు రూ.18,02,088 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ సంక్షేమ పథకాలు ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు.అనంతరం కొత్త పల్లె గోరి మండల కేంద్రంలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు,నాయకులు ఎన్ఎస్ఆర్ సంపత్ రావు,చిగురుమామిడి రాజు,తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ..

అక్షర దర్బార్,మహాదేవపూర్:ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహాదేవపూర్ మాజీ బి ఆర్ ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలుఅ న్నమనేని అరుణ, గోరు కంటి కృష్ణారావు, అనిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత,మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, పోల్సాని వంశీ వర్ధన్ రావు లో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరిక

అక్షర దర్బార్, మహాదేవపూర్ : పలిమేల మండల బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు కలుగూరి వెంకటయ్య బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, యూత్ అధ్యక్షుడు రవీందర్, తిరుపతి, రాజబాపు, దుర్గారావు లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నిక

అక్షర దర్బార్ మల్హర్ : తెలంగాణం, జయశంకర్ భూపాల పల్లి ఎస్. సి వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి కన్వీనర్ ముద్దమల్ల భార్గవ్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మలహర్రావు మండల కన్వీనర్ గా పసుల పోచయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మలహర్రావు మండలం లోని కొయ్యూరు గ్రామంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి జిల్లా కన్వీనర్ ముద్దమల్ల భార్గవ్ మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే మాలల సింహ గర్జనకు వేలాదిగా మాలలు తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్. మండల్ రాహుల్. పీక కిరణ్. కిరణ్ మాజీ జెడ్పిటిసి కొండా రాజమ్మ

లగచర్ల బాధితులను విడుదల చేయాలి

సేవాలాల్ సేనా మండల ఇంఛార్జ్ జాటోత్ సురేష్ నాయక్

అక్షర దర్బార్, తొర్రూరు: లగచర్ల ఘటనలో అన్యాయంగా అరెస్టు అయిన గిరిజన రైతులను తక్షణమే విడుదల చేయాలని సేవాలాల్ సేనా తొర్రూరు మండల ఇంఛార్జ్ జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దుబ్బ తండా గ్రామ శివారు భీముడు తండాలో సురేష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కంపెనీల పేరుతో గిరిజన రైతులపై దాడులు చేస్తుందని, వారి భూములను లాక్కొని రోడ్డున పడేయాలని చూస్తే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. పరిశ్రమల స్థాపనకు గిరిజన భూములే కనిపిస్తున్నాయా, రాష్ట్రంలో ఉన్న ప్రభు త్వ భూములు, బడా బాబులు ఆక్రమించుకున్న భూముల పైన సర్వే చేసుకొని నిర్మించాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతు సోదరులను విడుదల చేయాలని లేనియెడల సేవాలాల్ సేనా ఆధ్వర్యంలో గిరిజనులంతా ఏకమై ఎమ్మెల్యేలను గ్రామాల్లో తిరుగనీయమని హెచ్చరించారు.

పశువుల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తిమ్మంపేట పశువైద్యాధికారి బాలాజీ

అక్షర దర్బార్, దుగ్గొండి, పశువుల వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తిమ్మంపేట పశువైద్యాధికారి బాలాజీ తెలిపారు. బుధవారం మండలంలోని రేకంపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో తిమ్మంపేట దుగ్గొండి పశువైద్యాధికారులు. బాలాజీ తిమ్మంపేట, సోమశేఖర్ లు వైద్య సిబ్బందితో కలిసిశిబిరంలో 105పశువులు రాగా 47ఎదుకు రాని 38 దూడలకు నట్టల నివారణ మందులు 8 గర్భకోశ వ్యాధులు 7 కృత్రిమ గర్భధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెమెన్ అందుబాటులో ఉందన్నారు. దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ జహంగీర్,పావని గోపాలమిత్రులు, ప్రసాద్, లక్ష్మీనారాయణ, అక్బర్, మధుకర్ పాల్గొన్నారు.

ఆ రెండింటిపై ఎందుకంత ప్రేమ!

- కొందరు రైస్ మిల్లర్ల పట్ల అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు
- గత రబీ సీఎంఆర్ డెలివరీ జాబితాలో అగ్రభాగాన ఉన్న మిల్లులకే ప్రాధాన్యం
- ప్రస్తుతం సుమారు 15 వేల టన్నుల ఖరీఫ్ ధాన్యం కొనుగోలు
- ఇందులో శ్రీశైలం మల్లన్న, వీరభద్ర ఇండస్ట్రీస్ కు దాదాపు నలభై శాతం ధాన్యం తరలింపు
- కొన్ని రా రైస్ మిల్లులకు ఇప్పటికీ దక్కని ఖరీఫ్ ధాన్యం
- హనుమకొండలో జిల్లాలో అధికారుల తీరు ఇది
- కలెక్టర్ గారు చొరవ చూపాలని కొందరు మిల్లర్ల వినతి

అక్షరదర్బార్, హనుమకొండ : కొందరు రైస్ మిల్లర్ల పట్ల అధికారులు అనుసరిస్తున్న తీరు హనుమకొండ జిల్లాలో చర్చనీయాంశం అవుతుంది. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సేకరణ, ధాన్యం కేటాయింపులో చోటు చేసుకుంటున్న పరిణామాలు తీవ్ర విమర్శలకు తావిస్తున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపులు రైస్ మిల్లర్లను విస్మయ పరుస్తున్నాయి. గత రబీ సీజన్ కు సంబంధించి డెలివరీ చేయాల్సి ఉన్న సీఎంఆర్ జాబితాలో అగ్రభాగాన ఉన్న రైస్ మిల్లులకే ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపులో పెద్దపీట దక్కుతుండటం ఇపుడు రైస్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఉదాహరణకు శ్రీశైలం మల్లన్న, వీరభద్ర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులకు లభిస్తున్న ప్రాధాన్యం రైస్ ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చకు తెర లేపింది. ప్రస్తుతం ఇప్పటివరకు జిల్లాలో సుమారు 15 వేల టన్నుల ఖరీఫ్ ధాన్యం కొనుగోలు జరిగితే ఇందులో కేవలం ఈ రెండు రైస్ మిల్లులకే దాదాపు నలభై శాతం ధాన్యం చేరినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే జిల్లాలోని రా రైస్ మిల్లుల్లో కొన్నింటికి ఇంకా ఖరీఫ్ ధాన్యం గింజ కూడా దక్కలేదని సమాచారం. దీంతో రా రైస్ మిల్లర్లు ఆవేదన చెందుతున్నట్లు తెలిసింది.

- సీఎంఆర్ డెలివరీ జాబితాలో...

హనుమకొండ జిల్లాలో గత రబీకి సంబంధించి సుమారు 27 రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి 1100కుపైగా ఏసీకేల సీఎంఆర్ డెలివరీ కావాల్సి ఉందని తెలిసింది. ఇందులో పదకొండు రా రైస్ మిల్లులు 450కి పైగా ఏసీకేల బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉందని సమాచారం. రా రైస్ మిల్లుల్లో కమలాపురం మండలం కానిపర్తి, మరిపల్లిగూడెం గ్రామాల్లోని శ్రీశైలం మల్లన్న, వీరభద్ర ఇండస్ట్రీస్ రైస్ మిల్లుల నుంచి సుమారు 200కు పైగా ఏసీకేలా సీఎంఆర్ డెలివరీ కావాల్సి ఉందని సమాచారం. వీటిలో ఒక్కో మిల్లు నుంచి 100కు పైగా ఏసీకేల సీఎంఆర్ డెలివరీ కావాల్సి ఉన్నందున సీఎంఆర్ డెలివరీకి సంబంధించి రా రైస్ మిల్లుల జాబితాలో ఈ రెండు మిల్లుల కూడా అగ్రభాగాన ఉన్నట్లు తెలిసింది. ఈ రెండు మిల్లులూ ఒక యజమానివేనని సమాచారం. ఈ మిల్లుల్లో ప్రభుత్వానికి డెలివరీ చేయాల్సిన ఏసీకేల సీఎంఆర్ ధాన్యం మొత్తం ఉందా లేదా అనేది పక్కన పెడితే ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం కేటాయింపులోనూ వీటికి ప్రాధాన్యం దక్కుతుండటం చర్చనీయాంశమైంది.

- ఖరీఫ్ ధాన్యం కేటాయింపులో...

జిల్లాలో ఇటీవల ఖరీఫ్ ధాన్యం కొనుగోలు మొదలయ్యాయి. ఆయా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కొన్న ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ అధికారులు జిల్లాలోని రైస్ మిల్లులకు నిబంధనల ప్రకారం తరలిస్తున్నారు. ఇప్పటివరకు 30కి పైగా రైస్ మిల్లులకు సుమారు 15 వేల టన్నుల ధాన్యం తరలింపు జరిగినట్లు సమాచారం. ఇందులో శ్రీశైలం మల్లన్న ఇండస్ట్రీస్ కు దాదాపు 3400, వీరభద్ర ఇండస్ట్రీస్ కు సుమారు 2200 టన్నులకు పైగా ధాన్యం చేరినట్లు తెలిసింది. కొనుగోలు జరిగిన మొత్తం ధాన్యంలో సుమారు 40 శాతం వరకు ఈ రెండు మిల్లులకే దక్కడం రైస్ ఇండస్ట్రీస్ లో ఇపుడు చర్చకు దారి తీసింది. జిల్లాలోని రా రైస్ మిల్లుల్లో కొన్నింటికి దాన్యం తరలింపు అంతంత మాత్రం జరిగితే, మరికొన్నింటికీ ఇంకా తరలింపే మొదలు కాలేదని తెలుస్తుంది. గత రబీకి సంబంధించి సీఎంఆర్ ఎక్కువగా డెలివరీ చేయాల్సి ఉన్న మిల్లర్లకు ప్రస్తుతం కేటాయిస్తున్న ఖరీఫ్ ధాన్యం మిల్లింగ్ చేయడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున అసలే సీఎంఆర్ డెలివరీ చేయాల్సింది లేని మిల్లులకు ఇప్పటివరకు ధాన్యం చేరుకోపోవడంపై విమర్శలొస్తున్నాయి. ఈ పరిణామాలు రా రైస్ మిల్లర్లకు కొందరికి ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలనే వినతి తెరపైకి వచ్చినట్లు సమాచారం.

మిల్లెట్ యూనిట్ పరిశ్రమలో ఆహార పదార్థాలను రుచి చూస్తున్న కేంద్ర సహాయ మంత్రి

భూపాలపల్లిలో కేంద్ర సహాయ మంత్రి పర్యటన

- చెల్పూర్ లో మిల్లెట్ యూనిట్ పరిశీలన
- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో సమీక్ష

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసంగం, ఆకాంక్షాత్మక జిల్లా కార్యక్రమంలో భాగంగా బుధవారం మీ అందరినీ కలిసే అవకాశం నాకు లభించింది. దీనిని నేను చాలా ఆశీర్వాదంగా భావిస్తున్నాను. మిల్లెట్ ప్రాసెస్సింగ్ యూనిట్ చాలా బావుంది. మిల్లెట్స్ తో చేసిన స్వీట్స్ అద్భుతంగా ఉందని కేంద్ర వినియోగదారులు, ఆహారం, ప్రజా పంపిణీ. మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిమూబెన్ జయంతి బాయ్ బంబానియా తెలిపారు. బుధవారం రేగొండ మండలం, చెల్పూర్ గ్రామంలో మిల్లెట్ యూనిట్ పరిశ్రమ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోది నాయకత్వంలో, దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటోందని తెలిపారు. దేశంలోని ఏ మూలా కూడా అభివృద్ధికి నోచుకోకుండా ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం నిరంతర మార్గదర్శకత్వంలో పని చేస్తోందని పేర్కొన్నారు. నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, మన దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. సమావేశంలో జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కేంద్ర సహాయ మంత్రి సమీక్షించారు. ఈ కార్యక్రమాలల్లో అదనపు కార్యదర్శి ఖుష్బూ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ. మంగిలాల్, సిపిఓ బాబూరావు, డిఆర్డీఓ అవినాష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉద్యాన అధికారి సంజీవ రావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సంక్షేమ అధికారి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో దర్యాప్తు వేగవంతం

- రాయపర్తి ఎస్బీఐ బ్యాంక్ ను పరిశీలించిన సీపీ అంబర్ కిషోర్ ఝా
- అధికారులతో మాట్లాడి వివరాల సేకరణ
- బ్యాంక్ పరిసరాలు, లాకర్ల పరిశీలన

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం పరిశీలించారు. బ్యాంక్‌లో దొంగలు చొరబడి 15 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన ఘటనపై ఆరా తీశారు. సినీఫక్కీలో నిన్న జరిగిన భారీ చోరీకి సంబంధించి దర్యాప్తులో భాగంగా ఘటన స్థలాన్ని తనిఖీ చేశారు. బ్యాంక్ పరిసరాలను, దొంగలు పగలగొట్టిన లాకర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అంతేగాక.. బ్యాంక్ అధికారులతో మాట్లాడి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట డీసీపీలు రాజామహేంద్ర నాయక్, షేక్ సలీమా, రవీందర్, క్రైం ఏసీపీ భోజరాజు, ఏసీపీ నర్సయ్య, ఇతర పోలీస్ అధికారులున్నారు.

దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దు

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తేమ శాతం 17 ఉంటే ఎలాంటి జాప్యానికి తావులేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, మార్కెటింగ్, సహకార, వ్యవసాయ, పిఏసీఎస్ సీఈఓలతో కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్, ట్యాబ్ లో నమోదులు, కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్ల నిర్వహణ, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, పరికరాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యము పూర్తిగా ఆరబెట్టిన తరువాత తేమ శాతం కచ్చితంగా ఉన్న ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయొద్దని సూచించారు. రైతులు కల్లాల వద్దనే అరబెట్టి తేమ శాతం వచ్చిన తరువాత కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. విక్రయాలకు వచ్చే రైతులు పట్టాదారు పాసుబుక్ ఆధార్, బ్యాంక్ పాసుబుక్ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు, మాయిచ్చర్ మీటర్లు, టార్పాలిన్లు, గన్నీలు, డిజిటల్ గ్రీన్ క్యామ్ బర్లు, కాంటాలు, హస్క్ రిమోవర్స్, ట్యాబ్ ఉండాలని తెలిపారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో 7 రకాల రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాల్సి ఉందని అన్నారు. రైతులకు నీడ, మంచినీరు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు వేరువేరుగా ఉండాలని, కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి ఎస్ అనే ఆక్షరం తో ఎరుపు రంగు గుర్తు పెట్టాలని, దొడ్డు రకానికి ఆకుపచ్చ గుర్తు పెట్టాలని సూచించారు.